తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## మళ్లీ కరోనా కలకలం

మరోసారి కరోనా మహమ్మారి కలకలం సృష్టిస్తోంది. దేశంలో అంతకంతకూ పెరుగుతున్న కేసుల సంఖ్య సహజంగానే అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల కిందట విశ్వమంతటా విస్తరించి, లక్షలాది ప్రాణాలను కబళించిన ఈ పెనువ్యాధి పేరు వింటే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 వైరస్‌కు బలైన వారి సంఖ్య 70 లక్షల పైచిలుకే. అంతటి ప్రాణాంతక వ్యాధి కోరలు సాచి వస్తోందంటే ఎవరికి మాత్రం భయం కలగదు? సింగపూర్, హాంకాంగ్ దేశాలలో మొదలైన ఈ వైరస్ వ్యాప్తి రెండు వారాలు గడిచేసరికి ఇండియా గడప దాటి లోపలకు ప్రవేశించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పదుల సంఖ్యలో ఈ వైరస్ బారినపడినట్లు వార్తలు వినవస్తున్నాయి.

ఒక్క కేరళలోనే 430 కేసులు బయటపడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఒక వైద్యుడికే కరోనా సోకినట్లు వచ్చిన వార్తలు కలవరం కలిగిస్తున్నాయి. ఇప్పటివరకూ వెయ్యికి పైగానే కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ లెక్కగట్టింది. గతంలో మారణహోమం సృష్టించిన ఒమిక్రాన్ వైరస్సే ఇప్పుడూ వ్యాపిస్తున్నా, దాని ఉప వేరియంట్లే ప్రధానంగా వ్యాప్తిలో ఉన్నాయని, వాటివల్ల ప్రమాద తీవ్రత అంతగా ఉండదనీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ స్వయంగా పేర్కొనడం ఉపశమనం కలిగించే విషయం. ఒకప్పుడు రెండు రోజుల్లోనే వైరస్‌ల సంఖ్య రెట్టింపు అయ్యేవి.

కాగా ప్రస్తుతం వాటి వ్యాప్తిలోనూ, సంఖ్యలోనూ వేగం కనిపించడం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎల్ఎఫ్ 7, ఎన్ బి 1.8.1 అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నట్లు ఇండియన్ జెనోమ్ కన్సార్షియం గుర్తించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలూ విడుదల చేయకపోవడాన్ని బట్టి చూస్తే ఇప్పటి వైరస్ ప్రభావం అంతంత మాత్రమేనని స్పష్టమవుతోంది. వాతావరణ పరిస్థితులు, సామూహికంగా మసలడం, ప్రయాణాలు పెరగడం వంటివి కేసుల పెరుగుదలకు కారణం కావచ్చునేది వైద్యనిపుణుల అనుమానం. గతంలో కోవిడ్ ప్రబలినప్పుడు అంతా అయోమయ వాతావరణం నెలకొని ఉండేది. ఏ జబ్బో, ఎలా సోకిందో అర్థం కావడానికి చాలా రోజులు పట్టింది.

కరోనా వైరస్‌ను గుర్తించేలోగానే ఒకరినుంచి ఒకరికి పాకి, ప్రపంచమంతటా విస్తరించి మానవాళిని చుట్టుముట్టి ప్రాణాలు బలితీసుకుంది. అకస్మాత్తుగా ఊడిపడిన ఈ వైరస్ భరతం పట్టే విధంగా వ్యాక్సిన్ రూపొందించేందుకూ చాలా రోజులే పట్టింది. కరోనా నేర్పిన గుణపాఠాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య పరిశోధనా సంస్థలు సైతం చెట్టుకొకటి, పుట్టకొకటిగా పుట్టుకొస్తున్న ప్రాణాంతక వైరస్‌లపై అనుక్షణం ఒక కన్నువేసి ఉంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వ్యాపిస్తున్న కరోనా వైరస్ వల్ల అంతగా ప్రమాదం లేదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు కేంద్ర ఆరోగ్య వైద్యశాఖ ఇస్తున్న భరోసాను విశ్వసించవచ్చు.

అలాగే, ప్రస్తుతం కరోనా బారినపడినవారు రుచి, వాసన కోల్పోకపోవడం ఊరట కలిగించే విషయం. అలాగని ప్రాథమిక జాగ్రత్తలు పాటించకపోవడం ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఒకరినుంచి ఒకరు కనీసం ఐదారు అడుగుల దూరం మసలడం, మాస్కు ధరించడం, వీలైనంత వరకూ సామూహిక ప్రయాణాలకు స్వస్తి చెప్పడం వంటి స్వీయ జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికీ ఈ వైరస్ సోకే ప్రమాదం ఉందంటూ వైద్య నిపుణులు చేస్తున్న హెచ్చరికలు గమనార్హం. గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి కరోనా ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు గమనిస్తే, వెంటనే వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం. నిర్లక్ష్యం చేస్తే పక్కనున్నవారికి కూడా వైరస్ సోకే ప్రమాదం ఉందన్న సంగతి విస్మరించరాదు.

మరోవైపు ప్రభుత్వాలు సైతం కరోనా వైరస్ నివారణకు వినియోగించే మందులతో ఆస్పత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిపుష్టం చేయాలి. కీడెంచి మేలెంచమన్నట్లు ప్రస్తుతానికి బూస్టర్ డోస్‌లు అవసరం లేదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ చెబుతున్నా, పరిస్థితి చేయి దాటితే వినియోగించేందుకు టీకాలను సిద్ధంగా ఉంచడం మేలు. గతంలో టీకాలు తీసుకోనివారిని గుర్తించి వారికి తక్షణం టీకాలు ఇప్పించేందుకు కార్యాచరణ ఆరంభించాలి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధుల విజృంభణ పెరుగుతుందన్న వాస్తవాన్ని గమనంలో ఉంచుకుని, వైద్య ఆరోగ్య శాఖాధికారులు నడుం బిగించడం శ్రేయస్కరం

## మిస్ వరల్డ్ ఫైనల్స్‌లో
# మిస్ ఇండియా నందిని గుప్తా




**హైదరాబాద్ మే 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మిస్ వరల్డ్ 2025 ఫైనల్ పోటీలు మే 31న(శనివారం) హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఉన్న నాలుగో హాల్‌లో జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటి నుంచే కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రస్తుతం ఫైనల్ బరిలో నలుగురు నిలిచారు. వీరిలో ఏషియా, ఓషీనియా గ్రూప్ నుంచి భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నందినీ గుప్తా, యూరప్ ఖండం నుంచి మిస్ ఐర్లాండ్ జాస్మిన్ గర్హ్వాట్, ఆఫ్రికా నుంచి నమీబియాకు చెందిన సెల్మా కామనియా, అమెరికా కరీబియన్ గ్రూప్ నుంచి మార్టినిక్‌కు చెందిన ఆరెలీ జోచిమ్‌లు ఉన్నారు. ఫైనల్స్‌లో పోటీపడేది ఈ నలుగురే. వీరిలో ఒకరు 'మిస్ వరల్డ్' కిరీటాన్ని దక్కించుకుంటారు. మిగిలిన ముగ్గురిని ప్రతిభను బట్టి రన్నరప్‌లుగా ప్రకటిస్తారు.

**భద్రతా చర్యలు**

మిస్ వరల్డ్ 2025 ఫైనల్ పోటీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం పోలీసు విభాగం ట్రాఫిక్ విభాగం, పర్యాటక శాఖ, మిస్ వరల్డ్ నిర్వాహకులు సంయుక్తంగా కసరత్తు చేస్తున్నారు. ఫైనల్ పోటీ జరిగే హాల్ సామర్థ్యం 3,500 మంది మాత్రమే. పూర్తిసంఖ్యలో అతిథులు వచ్చే అవకాశం ఉంది. ఆమేరకు ఏర్పాట్లు, భద్రతా చర్యలను చేపట్టనున్నారు. ఫైనల్ వేడుకలు మే 31న సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కొనసాగుతాయి.

**మిస్ వరల్డ్' రేసులో ఇండియా, వెనెజ్వెలాలదే అగ్రపీఠం**

'మిస్ వరల్డ్' కిరీటం దక్కించుకోవడంలో ఇప్పటివరకు ఇండియా, వెనెజ్వెలాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇప్పటివరకు భారత్ నుంచి ఆరుగురు ఈ కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. రీటా ఫారియా (1966), ఐశ్వర్యా రాయ్ (1994), డయానా హైడెన్ (1997), యుక్తాముఖి (1999), ప్రియాంకా చోప్రా (2000), మానుషి చిల్లార్ (2017) మిస్ వరల్డ్ అయ్యారు. వెనెజ్వెలా కూడా ఆరుసార్లు విజయంతో ఇండియా సరసన నిలిచింది. తర్వాతి స్థానాల్లో యూకే (5), యూఎస్ఏ (3), దక్షిణాఫ్రికా (3) ఉన్నాయి.

## ఏపీలో పూర్తిగా విస్తరించిన
# నైరుతి రుతుపవనాలు

**ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు**

**మే 26 రాయలసీమలో ప్రవేశం**

**మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ**

**అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ**

**రాష్ట్ర ప్రజలకు ఉపశమనం, వర్షాకాలం ఆరంభం**



**అమరావతి మే 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమనం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ 4వ తేదీ ప్రాంతంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈసారి తొమ్మిది రోజులు ముందుగానే పలకరించడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇంత త్వరగా రుతుపవనాలు రావడం ఇదే తొలిసారని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అరేబియా సముద్రంలోని వాతావరణ పరిణామాలు, భూమధ్యరేఖ మీదుగా వీస్తున్న గాలులు బలపడటమే ఈ ముందస్తు రుతుపవనాలకు కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) విశ్లేషిస్తోంది. దేశవ్యాప్తంగా కూడా 2025లో రుతుపవనాల కదలిక వేగంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సకాల వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఈ వర్షాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు వరి నారు నాటుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో కనిపిస్తుండటం, వ్యవసాయ వర్గాల్లో నెలకొన్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు

## ఎన్టీఆర్ దార్శనికతతో.. చంద్రబాబు అడుగులు

ప్రశంసలు అందుకున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. సినిమా మాధ్యమంగా ఎన్టీఆర్.. యావత్ సమాజాన్ని చైతన్యవంతులు చేశారని మోదీ చెప్పారు. ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే సమాజంలో స్ఫూర్తినింపే సినిమాలు తీశారని అన్నారు. తాము అందరం ఎన్టీఆర్ నుండి ఎంతో ప్రేరణ పొందామని మోదీ నివాళి అర్పించారు. తన స్నేహితుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ఏపీలో అదికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఎన్టీఆర్ ఆశయాలను సాధించడానికి, ఆయన దార్శనికతలో ప్రయాణించడానికి నిరంతరాయంగా కృషి చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు.

## సినిమాల్లోనూ, రాజకీయాలలోనూ
# ఎన్టీఆర్ రారాజు .. చంద్రబాబు

ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిచారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు అని ప్రశంసలు కురిపించారు.. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు లో రెండో రోజైన నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా సభా వేదికపై ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికి పండగ రోజు.. ఒక వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు సీఎం చంద్రబాబు.. . తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు. నీతి, నిజాయతీ, పట్టుదల ఆయన ఆయుధాలుగా అభివర్ణించారు.. 33 ఏళ్లు వెండితెరకు.. 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారని ప్రశంసలు కురిపించారు.. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతులకు నేస్తం. అధికారం అంటే బాధ్యత.. పదవి అంటే సేవ అని నిరూపించారని గుర్తుచేశారు.. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.. పాలకులు అంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చిన వ్యక్తి ఆయన అని కొనియాడారు చంద్రబాబు.. టీడీపీ కొత్తతరహా పరిపాలన కు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికి అప్పుడు ప్రజాఅభిప్రాయం తీసుకుంటున్నాము.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం అన్నారు చంద్రబాబు.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందన్నారు.. అయితే, ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగు జాతి ఉన్నంతవరకు ప్రజలకు ఎన్టీఆర్ గుర్తుంటారు. తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భరోసా.. టీడీపీ జెండా అన్నారు చంద్రబాబు..

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు

ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది. ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు..

## "నాటి అరాచకపాలనను కళ్లకట్టిన
# 'యువగళం' అక్షర రూపం!





జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైసిపి ప్రభుత్వం అడగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాధలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన ముఖ్యమంత్రి యువనేత లోకేష్ ను అభినందిస్తూ... యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

**యువగళం పుస్తక సంకలనం.. తండ్రికి తొలి ప్రతిని గిఫ్ట్ గా ఇచ్చిన లోకేష్**

కడప : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తాను జరిపిన యువగళం విశేషాలతో పుస్తక సంకలనం చేశారు. ఈ మహానాడులో ఆ పుస్తకాన్ని చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం తొలి ప్రతిని తండ్రికి గిఫ్ట్ గా అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల ఆదరాభిమానాలను గుర్తుచేసుకున్నారు. ఈపుస్తకాన్ని తనకు స్ఫూర్తిప్రదాత అయిన చంద్రబాబుకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని లోకేశ్ తెలిపారు. పుస్తకంలోని అనేక కథనాలు, చిత్రాలు తనకు గత జ్ఞాపకాలను గుర్తుకు తెస్తున్నాయని, అదే సమయంలో తనపై ఉంచిన అపారమైన బాధ్యతను కూడా స్ఫురణకు తెస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర ఆసాంతం తనకు అండగా నిలిచి, నాపై ప్రేమ, ఆప్యాయతలను కురిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నారా లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మహానాడు వంటి కీలకమైన సందర్భంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం, తొలి ప్రతిని చంద్రబాబుకు అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

## ఇకపై అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

చర్యలు చేపట్టాలని పేర్కొంది ప్రభుత్వం.. ఓ వైపు కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోంది.. ఈ పసుపు పండగ వేదికగా ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు.. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరగనున్నాయి..

## పసిమొగ్గపై అత్యాచారం .. నిందితుడ్ని కఠినంగా
# శిక్షించాలన్న పవన్ కల్యాణ్

కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత ని ఆయన కోరారు. చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మహానాడు పెద్ద డ్రామా : జగన్

అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని మండిపడ్డారు జగన్. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష్య సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరులో హత్యలు జరిగాయని అంటూ, హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు, టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు తమ పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లి మీద కేసులు పెట్టారన్నారు. ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రి కాకాణిని అరెస్టు చేశారన్నారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారని, ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోందని అన్నారాయన.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఈసారి 2.%ఉ%లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీతో సహా రిటర్న్ గిఫ్ట్ లు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించిన వారిని కూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానికి వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది అని జగన్ అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు..

రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని, అయితే చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన అని విమర్శించారు. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదని పేర్కొన్నారు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కన పెట్టలేదన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చామని అంటూ దాని ప్రతిఫలమే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని స్పష్టం చేశారు జగన్.

# 'మహానాడు' రెండో రోజు చిత్ర మాలిక..
















రెండవరోజు "మహానాడు"లో సిఎం నారా చంద్రబాబు నాయుడుతో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు













డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

గురువారం 29 మే 2025

## రోడ్లపై మట్టి ట్రాక్టర్ల జోరు.. జనం బేజారు



**పోలవరం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండలంలో గత నాలుగు రోజులుగా రాత్రనకా పగలనకా గూటాల నుండి పోలవరం వరకూ ప్రధాన రహదారులపై మితిమీరిన వేగంతో జోరుగా దూసుకుపోతున్న మట్టి ట్రాక్టర్ల వేగానికి రోడ్లపై జనం బేజారెత్తుతున్నారు. వివరాల్లోకి వెళితే పట్టిసీమ కొవ్వాడ కాలువ అవుట్ ఫాల్ స్లూయిజ్ కాలువ పూడికతీత పనుల్లో భాగంగా అధికారులు మట్టి తవ్వి పోస్తుండగా తవ్విన మట్టిని మండలంలో పంటపొలాలు మెరక చేసుకోవడానికి రైతులకు అనుమతులు ఇచ్చారు. దీంతో పోలవరం మండలంలో పోలవరం నుండి గూటాల వరకూ రైతులు తమ పంట పొలాలు మెరక చేసుకోవడానికి ఆ మట్టిని తరలిస్తున్నారు. మండలంలో సుమారు 50 ట్రాక్టర్లు రాత్రింబవళ్ళు ఈ మట్టిని తరలిస్తున్నాయి. ఎక్కువ ట్రిప్పులు తిరిగితే ఎక్కువ కిరాయిలు వస్తాయనే దురాశతో మట్టి ట్రాక్టర్ల డ్రైవర్లు ప్రధాన రహదారులపై మితిమీరిన వేగంతో వెళుతూ ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులను ద్విచక్రవాహనదారులను, రోడ్లపై పాదచారులను, రోడ్డుపక్క వ్యాపార సంస్థలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటాయో అనే భయాందోళనలకు ప్రజానీకం గురవుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పోలవరం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** తెలుగు బాష, తెలుగు జాతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ సీనియర్ నేత కుంచే దొరబాబు అన్నారు. బుధవారం దివంగత ముఖ్యమంత్రి టీడీపీ స్థాపకులు నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా పోలవరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షులు బొద్దు కృష్ణ ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలవరం ఏటిగట్టు సెంటర్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి, పులిహోర, స్వీట్లు, మిక్చరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ అన్న అనే పదానికి నిలువెత్తు రూపంగా నిలిచి తెలుగు సినీ వినీలాకాశంలో దృవతారగా మెరిసి, పార్టీ స్థాపించిన 6 నెలల వ్యవధిలోనే అర్ధశతాబ్ద కాలపు చరిత్ర కలిగిన జాతీయ పార్టీ కాంగ్రెస్ని ఎదిరించి నిలబడి ముఖ్యమంత్రిగా పదవికెక్కి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బంగారు బాటలు వేసి, ప్రపంచ నలుమూలలా తెలుగువాడి వాడివేడి చాటిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు నునకాని రాంబాబు, పోతుల శ్రీను, మంగిన కొండ, తెల్లం సూర్యచంద్రం, పాదం ప్రసాద్, కుంజం సుభాషిణి, జల్లేపల్లి వెంకటనరసిం హారావు, యడ్ల వినోద్, పిల్లి నాగరాజు, గంధం రాము, ఆకుల రాజా, కొత్తపల్లి సత్యన్నారాయణ, బండారు శ్రీనివాసరావు, కంభంపాటి గోపి, కోడి పోసిబాబు, రెల్లి కొం డబాబు, పైలా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**పోలవరం, మే 28 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కలుం బాపరాజు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలుం బాపిరాజు, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు దాపర్తి బాబురావు, నర్సారపు నాగేంద్ర, మామిడిపల్లి ప్రసాద్, జాను పాముల సుబ్రహ్మణ్యం, కంబాల నాగు, సీతారపు తమ్మి రెడ్డి, కరకం కామరాజు, శంకరపు కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ చాపర్ల వెంకటాచలం, రుద్రం రామకృష్ణ, కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## థియేటర్లలో నిబంధనలు పాటించాలి- జాయింట్ కలెక్టర్ నిషాంతి



**అమలాపురం, మే 28, , (తెలుగు రాష్ట్రం విలేకరి):** సినిమా థియేటర్లను యాజమానులు సినిమా ఆటోగ్రఫీ, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ అన్ని అనుమతులతో నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలకు మేరకు అమలాపురం పట్టణంలోని సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక శేఖర్ థియేటర్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్లలో ఆహార పానీయాల ధరలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా థియేటర్ యాజమానులు పరిశుభ్రంగా థియేటర్లను నిర్వహించాలని సూచించారు. ఆహార పానియాల ధరలు నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. థియేటర్ లైసెన్స్, ఫైర్ లైసెన్స్ , పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, సినిమా టికెట్ల, ఆహార పానీయాల ధరలు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించినట్లు చెప్పారు. థియేటర్ లో నిర్వహణ వ్యవస్థ ఆటోమేటిక్ , మాన్యువల్గా పనిచేసే ఎలక్ట్రిక్ ఫైర్ అలారం సిస్టమ్, వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం వంటి పలు అంశాలపై తనిఖీలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. థియేటర్ కాంప్లెక్స్ లో మహిళల మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించి, చిన్న చిన్న లోపాలను గుర్తించి పరిష్కార దిశగా తగు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలను ఆదేశించారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాహసిల్దార్ అశోక్ కుమార్, వీఆర్వో ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకథ ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం.



**రావులపాలెం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు, మే 28, 2025 బుధవారం నాడు వెదిరేశ్వరం జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బుర్రకథ, సాంస్కృతిక కళాబృందం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తాయి, ఎలా వ్యాపించవు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బాధితుల పట్ల సమాజంలో మనోభావాలు ఎలా ఉండాలి వంటి విషయాలపై స్పష్టమైన సమాచారం అందించారు. అదేవిధంగా, క్షయవ్యాధి, సుఖవ్యాధులు, చికిత్సా విధానాలు, కండోమ్స్ వినియోగం, ఎయార్టీ మందుల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అధికంగా ఉన్న మార్కెట్ ప్రాంతాల్లో, హెచ్ఐవీ ప్రభావిత గ్రామాలలో వీధినాటకాల రూపంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డా. సిహెచ్.వి. భరత్ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ గీతాంజలి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. నందిబాబు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కొత్తపేట, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మహానటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు బుధవారం నాడు కొత్తపేటలో ఘనంగా నిర్వహించబడాయి. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఐఎస్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, ఉప సర్పంచ్ విళ్ళ మారుతి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహనరావు, కొత్తపేట టీడీపీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణతో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లా రమణ, దేవపాటి వెంకటేశ్వరరావు, అద్దంకి చంటిబాబు, బయ్యే రాంబాబు, దంగేటి చంటి, సలాది చిన్ని, పప్పుల బుజ్జి, పప్పుల కొత్తయ్య, ఏ. సూర్యనారాయణ, నక్కా విజయ్, సలాది అంజిబాబు, లంక సుబ్రమణ్యం, కముజు తాతాజీ, ఎలిశెట్టి ప్రభాకర్, ముద్రగడ పణిరాజు, ముద్రగడ సుబ్బారావు, బూసి రమణ, కముజు శ్రీనివాసరావు, బూసి విష్ణు, బొరుసు సత్తిబాబు, కుడిపూడి సత్తిబాబు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "తెలుగుదేశం జిందాబాద్", "ఎన్టీఆర్ అమర్ రహే" అనే నినాదాలు పెద్ద ఎత్తున వినిపించాయి. విళ్ళ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించడం, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.

## గంజాయి విక్రయానికి ప్రయత్నం.

### -ఏడుగురు యువకులు అరెస్ట్.






**రావులపాలెం, మే 28 (తెలుగు రాష్ట్రం విలేకరి):** రావులపాలెం మండలం లోని ఊబలంక గ్రామంలో గంజాయి విక్రయానికి ప్రయత్నిస్తున్న ఏడుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.5,000గా పోలీసు వర్గాలు తెలిపాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి బి.కృష్ణరావు ఐపీఎస్ ఆదేశాలతో, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో, రావులపాలెం పోలీసులు ఈ దాడిని చేపట్టారు. ఇన్స్పెక్టర్ ఎం.శేఖర్‌బాబు, ఎస్ఐ నాయుడు రాము, ఇతర సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో, ఉబలంక గ్రామంలో ఏటిగట్టు పక్కన ఉన్న రావిచెట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గంజాయి తాగేందుకు, విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పోలీసులకు తెలిసింది. అరెస్ట్ అయిన వారు: 1. సత్తి భాస్కర వీరరెడ్డి ఏ బాచి (23), ఊబలంక, 2. పెసంగి సింహాద్రి ఏ నాని (23), ఊబలంక 3. సిరిగినీడి పవన్ (22), రావులపాలెం 4. సత్తి వీర సత్య సాగర్ రెడ్డి (29), రావులపాలెం 5. వాసంశెట్టి చంద్ర మౌళి (23), మెర్లపాలెం 6. మల్లిడి కిరణ్ రెడ్డి (27), రావులపాలెం 7. మామిడిపల్లి నాగరాజు (26), ర్యాలీ, ఆత్రేయపురం మండలం. వారిపై రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు (నెం: 179/2025) నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు

## థియేటర్ల బంద్ నిర్ణయంలో అనుశ్రీ పాత్రలేదు

### -జిల్లా సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోళ్ళ బాబు



**రాజమహేంద్రవరం, మే 28(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** థియేటర్ల బంద్ నిర్ణయంలో జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి, సినీ ఎగ్జిబిటర్ అనుశ్రీ సత్యనారాయణ ప్రమేయం, లేదని తూర్పుగోదావరిజిల్లా సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోళ్ళ అచ్యుత రామారావు (బాబు) చెప్పారు. జె.ఎన్.రోడ్డులోని సితార సమావేశం హాలులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్కువ అద్దెతో థియేటర్లు నడపడం కష్టంగా ఉందని, మల్టీ ఫ్లెక్స్ థియేటర్లకు ఇచ్చే విధంగా ఇక్కడ కూడా పర్సంటేజీ చెల్లించాలని తాము కోరామని వివరించారు. థియేటర్ల విద్యుత్ చార్జీలు, జీతాలు చెల్లించడం కష్టంగా ఉందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లాలో 180 థియేటర్లు ఉండేవని ఇప్పుడు 70 థియేటర్లు మాత్రమే మిగిలాయని ఆయన తెలిపారు. జూన్ 1 వ తేదీ నుంచి థియేటర్లు బంద్ చేస్తామని చెప్పలేదని అన్నారు. అయితే ఇకపై విడుదలయ్యే సినిమాలకు పర్సంటేజీ ఇస్తేనే ఆడతామని కోళ్ళ బాబు చెప్పారు. అద్దె తీసుకుని సినిమా ప్రదర్శనలు వేయడం ఆయా థియేటర్ల యజమానుల ఇష్టమని ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు విడుదల సమయంలో బంద్ చేస్తామని తాము ఎక్కడా చెప్పలేదని, థియేటర్ల మనుగడ కోసం, తమ సమస్యల పరిష్కారం కోసం బంద్ చేయాలని ఏప్రిల్ 19 న జరిగిన సమావేశంలో అనుకున్నామని ఆయన చెప్పారు. హీరోలు ఏడాదికి రెండు సినిమాలు చేస్తేనే థియేటర్ల మనుగడ కొనసాగుతుందని, లేదంటే మరో ఏడాదిలో థియేటర్లు మూతపడడం ఖాయమని కోళ్ళ బాబు చెప్పారు.

## తమ్ముడు శిరీష్ రెడ్డిని కాపాడుకునేందుకు దిల్ రాజు నన్ను బలి చేశాడు-అనుశ్రీ సత్యనారాయణ



**రాజమహేంద్రవరం, మే 28(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** థియేటర్ల బంద్ విషయంలో తన తమ్ముడు శిరీష్ రెడ్డిని కాపాడుకోవడానికి దిల్ రాజు తనను బలిపశువును చేశాడని సినీ ఎగ్జిబిటర్ అనుశ్రీ సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం సాయికృష్ణ థియేటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సమయంలో నైజాం ఏరియాలో దిల్ రాజు, సురేష్ బాబు థియేటర్ల బంద్ కు తెర తెర లేపారని, కాని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు బయపడి ఆ నెపం తన మీద వేశారని వాపోయారు. పవన్ కల్యాణ్ నా దేవుడు, నా అభిమాన హీరో, ఆయన నటించిన హరిహర వీరమల్లు సినిమాకు ఏపీలో ఎటువంటి ఆటంకాలు ఉండవని, థియేటర్ల బంద్ లేదని తాను ముందే చెప్పానని ఆయన అన్నారు. కాని దిల్ రాజు పవన్ కల్యాణ్ ఆగ్రహం నుంచి తన తమ్ముడు శిరీష్ రెడ్డిని కాపాడుకునేందుకు థియేటర్ల బంద్ నిర్ణయంలో తన ప్రమేయం ఉందని చెప్పాడని మండిపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారం ఉందని చెబుతున్న దిల్ రాజు దానిని బయటపెట్టాలని అనుశ్రీ సత్యనారాయణ డిమాండ్ చేశారు. నైజాం ఏరియాలో సినిమా విడుదలైతే థియేటర్లకు పర్సంటేజీ ఇస్తారని, కాని ఏపీలో ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో థియేటర్లకు చెల్లించే అద్దె తక్కువని అందుకే తాము కూడా పర్సంటేజీ చెల్లించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నామని ఆయన వివరించారు. తాను ఎప్పుడూ తెలంగాణ ఫిలిం ఛాంబర్ కు లెటర్ పెట్టలేదని ఆయన స్పష్టం చేశారు. నన్ను జనసేన పార్టీలో బ్యాడ్ చేసేందుకు, తన తమ్ముడు శిరీష్ రెడ్డిని కాపాడుకునేందుకు దిల్ రాజు కమల్ హాసన్ ను మించి నటిస్తున్నాడని అనుశ్రీ సత్యనారాయణ విమర్శించారు. తన ప్రమేయం ఉన్నట్లు నిరూపించాలని లేదంటే దిల్ రాజుపై న్యాయ పోరాటానికి సిద్ధమని అనుశ్రీ సత్యనారాయణ చెప్పారు.

## వారణాసి ఐఐటీలో పి.హెచ్.డి ప్రవేశం పొందిన శ్రీలలిత

### - అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్



**అమలాపురం మే 28, (తెలుగు రాష్ట్రం విలేకరి):** అమలాపురం అగ్రహారంకు చెందిన కర్రా శ్రీ లలిత ప్రతిష్టాత్మక వారణాసి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీ.హెచ్.డి ప్రవేశం పొందారు. బుధవారం ఆమె అమలాపురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను అభినందించారు. అరుదైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ (ఏఐ ఎంఎల్) రంగాల్లో పరిశోధన చేయాలన్న సంకల్పంతో ముందు కెళ్లిన శ్రీ లలిత భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన వారణాసి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీ.హెచ్.డి ప్రవేశం సాధించారన్నారు. శ్రీ లలిత ప్రముఖ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) శాస్త్రవేత్తగా సీటు పొందడం సంతోషించదగ్గ పరిణామమన్నారు. ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్తగా దేశవ్యాప్తంగా పేరు గాంచిన కర్రా సంతోష్ శాస్త్రి సతీమణి శ్రీ లలిత అన్నారు. 1919లో స్థాపితమైన బనారస్ హిందూ యూనివర్సిటీలో భాగంగా ఉన్న ఐఐటీ భారతదేశం మొత్తంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ టెక్నికల్ విద్యాసంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. పరిశోధన, సాంకేతిక అభివృద్ధిలో ఈ సంస్థ మకుటాయమానంగా నిలుస్తోందన్నారు. ఇలాంటి చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన వేదికపై శ్రీ లలిత కృత్రిమ మేధ సంబంధిత అంశాల్లో డాక్టరేట్ స్థాయిలో పరిశోధన చేయనున్నారన్నారు. ఆమె భవిష్యత్తు పరిశోధనలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశానికి సాంకేతికంగా కొత్త దారులు చూపే పరిశోధనలకు ఆమె తోడ్పాటు అందించగలరని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం
మే 29,
గురువారం 2025



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చింతూరు, మే 28(తెలుగు రాష్ట్రం విలేఖరి):

మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యుగపురుషుడు తెలుగువాడి ఖ్యాతి ప్రపంచ స్థాయికి తెలియజేసిన వ్యక్తి అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 102 వ జయంతిని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలో ఉద్యోగాలు ఆదివాసులకే ఉండాలని సంస్కరణ తీసుకువచ్చిన వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు అలాగే పివిటిసిలకు అంథోదయ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం, పేద పిల్లల చదువుకోవడానికి రెసిడెన్సి స్కూల్ అలానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకొచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఓబుల్నేని రామారావు చౌదరి, జాంగిర్, సీనియర్ నాయకులు పొదిలి రామారావు, కట్టా శంకర్, ముత్యాల శ్రీరామ్, యూత్ అధ్యక్షులు గద్దం సురేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు, ఆసిఫ్, తుర్ర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

ఎటపాక, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):



పురుషోత్తపట్నం గ్రామంలో టిడిపి నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముప్వ శ్రీనివాస్ , మండల వైస్ ప్రెసిడెంట్ దొంతు మంగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరి సత్యనారాయణ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేశారు. సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్



జగ్గయ్యపేట, మే 28 (తెలుగురాష్ట్రం విలేకరి):

విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన నాయకుడు, రాజకీయాల్లో తిరుగులేని మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా కడప మహానాడు ప్రాంగణంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పాలనకు ఆధ్యుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో అయన ఎదిగిన తీరు అందరికి ఆదర్శం అని అన్నారు. పేదవాడి ఆకలిని తీర్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం 2 రూపాయల పథకం తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కూడు, గూడు, గుడ్డ అనే మూడే మూడు విధానాలతో ముందుకు సాగారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని తన రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో అందరికీ సమున్నత న్యాయం కల్పిస్తూ అభివృద్ధి పథంలో పరిపాలిస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి సుభాష్, తాటి రామారావు, దోప్పలపూడి నవీన్, దుప్పలపూడి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి



కాట్రేనికోన, మే 28(తెలుగురాష్ట్రం విలేకరి):

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం కాట్రేనికోన మండలంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. చెయ్యేరు అగ్రహారంలో గల ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో కేక్ కోసి స్వీట్లు పంచారు. చెయ్యేరు గ్రామ కమిటీ అధ్యక్షుడు గిద్ది చంటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు ,గూడు,గుడ్డ (తిండి బట్ట,వసతి ) అనే నినాదం తో తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన రాష్ట్రానికి ,తెలుగు జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లి సురేష్, నీటి సంఘం డిసి ఆకాశం శ్రీనివాస్, తృవటపల్లి శ్రీను,ఎం. శ్రీను రాజు, రామలింగ రాజు,నంద్యాల వెంకన్న బాబు, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వరరావు, వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ,బండారు ఏసు ,సలాది నానాజీ,వెర్రి బాబు, మోర్త శ్రీనివాస వర్మ,కె. శ్రీను,యు.నారాయణ (డాన్),మహాలక్ష్మి,ఏసు,బాలాజీ, కె. శ్రీను, ఇసుక పట్ల రాంబాబు, గంగుమళ్ల భద్ర రావు, బాబి, బాలు యాదవ్, కె. సత్య ప్రసాద్, శ్రీనివాస రావు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి

### -ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలో నాయకులు



వి.ఆర్.పురం, మే28(తెలుగు రాష్ట్రం విలేకరి):

మారుమూల గ్రామమైన, మహానగరమైన అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శిలు బురఖా కన్నా రావు, ఆచంట శ్రీనివాసరావు, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. బుధవారం రేఖపల్లి ఎన్టీఆర్ జంక్షన్లో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి మండల అధ్యక్ష, కార్యదర్శి ఆచంట శ్రీనివాస్, బురక కన్నా రావు, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీ.టి.సి ముత్యాల రామరావు పూలమాల వేసి అన్న ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి పునాదులను నాడు నందమూరి తారక రామారావు వేశారని గుర్తు చేసుకున్నారు. నందమూరి తారక రామారావు ఆశయసార్థ్యలో కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించారని వారు చెప్పారు. నాటి నుండి నేటి వరకు పగలు రాత్రి పనిచేసి తెలుగు దేశం పార్టీకి వెన్ను దన్నుగా నిలిచారని అన్నారు. మండల కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ.టి.సి ముత్యాల రామరావు, ఎం.పి.టి.సి వాళ్ళవెంకటేశ్వరరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గొంది చంద్రయ్య, మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లికార్జునరావు, ఐ.టి.డి.పి కన్వీనర్ ముత్యాల సిద్ధార్థ(సిద్దు), రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,(మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిలు బుర్రక సారయ్య, కారం సిరమయ్య, బొర్రా ఆదినారాయణ (దేవస్థానం చైర్మన్), వడ్డాణపు సత్యనారాయణ, సీనియర్ మామిడి రాజు, తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



చింతలపూడి, మే 28(తెలుగు రాష్ట్రం విలేఖరి):

టిడిపి స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా చింతలపూడి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చింతలపూడిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టె, పాలు తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీని పెట్టి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా చేస్తూ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని, ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు విలువ తెలియజేసిన మహోన్నత గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ టిడిపి ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్, రైతు జిల్లా కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు, మాజీ టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కోంద్రు దేవా, నలమాటి రామకృష్ణ, తిరుమెల్లి రామారావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ తాటి మణి, నాయకులు కంభం రమేష్, సొంగ ఏసుపాదం, కొనకళ్ళ సతీష్, తెలుగు యువత అధ్యక్షులు నత్త రవి, శ్రీరామమూర్తి, కంచర్ల అబ్రహం, రావెళ్ల హనుమంతరావు, గన్నమనేని వాసు, టోకూరి ఏబు, పోతురెడ్డిపల్లి సుబ్బారావు, బాణావతు శంకర్, షబ్బీర్, రమణ, సత్తిబాబు, చిట్లూరి రాజా, వెంకటేశ్వరరావు, గణేశ్వరరావు, జైపాల్, ఎర్రగుంటపల్లి ఎంపీటీసీ భాస్కర్, బోద సాగర్, పీక నాగేంద్ర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



టీ. నర్సాపురం, మే 28 (తెలుగురాష్ట్రం విలేఖరి):

బొర్రంపాలెం నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గండబోయిన శ్రీను ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శివంగుల సత్యనారాయణ, గండబోయిన వెంకట్రావు, గుట్లరామారావు, వెదుళ్ళ వెంకటేశ్వరరావు, జంగాల సత్తిబాబు, బోనాల కాంతారావు, గేరికల రాంబాబు, పంపవరపు సురేష్, సూరంపూడిరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ మేట్లకు వేతనం 10,000 ఇవ్వాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

టీ.నర్సాపురం, మే 28 (తెలుగురాష్ట్రం విలేఖరి):



ఉపాధి హామీ పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ మేట్లకు కనీస వేతనం పదివేల రూపాయలు కేటాయించాలని ప్రతిమేటుకి మనిషికి ఐదు రూపాయలు చొప్పున ప్రభుత్వం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గూడెల్లి వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీ.నర్సాపురం మండలం చాకలి చెరువులో ఉపాధి పని ప్రదేశ పర్యటనలో భాగంగా కూలీలతో మాట్లాడారు. గత నాలుగు వారాలుగా ఉపాధి పని డబ్బులు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ ఏం చేస్తుందని, తక్షణమే ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి కనీస వేతనం 6 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కుమారి సుధారాణి పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

జీలుగుమిల్లి, మే 28(తెలుగురాష్ట్రం విలేకరి):



స్వర్గీయ నందమూరి తారక రామారావు102వ జయంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు బాలింతలకు పళ్ళు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ ని అన్నారు. తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కె దక్కుతుందని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయల బియ్యం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. సినీ రాజకీయ రంగాల్లో ఆయన అగ్రస్థానంలో నిలిచారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు, ఎంపీటీసీ నాళి శ్రీను, నాయకులు బాసిన రాజబాబు, ముప్పిడి సురేష్ రెడ్డి, గూడపాటి పుల్లయ్య, తోట బాలు, గూడెల్లి లక్ష్మీనారాయణ, అకిరెడ్డి ప్రసాద్, పులుమోలు శివాజీ, పూసం ఉదయ్ కుమార్, పేరు బోయిన దాము, గద్దె సుబ్రమణ్యం, గారపాటి శ్రీను, పైడి మాల కృష్ణ, పీతల నాగేశ్వరావు, బోలగాని అఖిల్, సుంకవల్లి రాజేష్ చౌదరి, ఉండవల్లి కిరణ్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



దేవీపట్నం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి ముంద్రు మధుసూదన్ రావు, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోళ్ల చంటిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి మనుగడ ఉన్నంత వరకు ఎన్టీ రామారావు పేరు చిరస్థాయిగా అందరి మనసులో నిలుస్తుందని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, ఏరియా ఇన్చార్జిలు అడబాల వీరభద్రరావు, పుట్టపలి మల్లేష్, నీటి సంఘం అధ్యక్షులు కీర్తి గంగరాజు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బ్రహ్మాజీరావు, మాజీ ఎంపీటీసీ రాంబాబు,మాజీ సర్పంచ్ ఏసుబాబు,ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, అరకు పార్లమెంటు విభాగ కార్యదర్శి కొత్తపల్లి అన్నవరం, గ్రామ కమిటీ అధ్యక్షులుచిక్కాల బూరయ్య, రాచ శ్రీనివాస్ రెడ్డి, కొణుతుల బాబురావు, కొణుతుల చిట్టిబాబు, ట్రైలర్ నాని,లగన్నిశెట్టి వీరబాబు, పెనుమచ్చి తేజ,కొల్లు నాని, అడబాల వెంకన్న,కొణుతుల పెంటయ్య, పత్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ మంత్రి అనిత రాజీనామా చేయాలి -మేడా శ్రీనివాస్ డిమాండ్

రాజమహేంద్రవరం సిటీ, మే 28(తెలుగురాష్ట్రం ప్రతినిధి):



తెనాలి అమానుష ఘటనపై చంద్రబాబు తక్షణమే చర్యలు చేపట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ నేడొక ప్రకటన ద్వారా కోరారు. తెనాలి పోలీస్ జరిపిన బహిరంగ దాడిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. అంబేద్కర్ వారసులుగా రాజకీయ ప్రయోజనాలు పొందుతున్న వారు మోనం వెనుక కారణాలు ఏమిటి? పోలీస్ బహిరంగ దాడిలో గాయపడిన యువకుల ఆత్మ గౌరవం ఏమిటని , రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,17,19,21,21(ఏ) అమలు వట్టి మాటలేనా! సామాన్యులకు భద్రత లేని ప్రజాస్వామ్యంలో నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటు బ్రతుకుతున్నారు. కర్నూల్ వేదికగా పని చేస్తున్న మానవ హక్కుల సంఘం ఎందుకు ఉన్నట్టో, ఆ కార్యాలయంతో ఎవరికి మేలు జరుగుతుందో అంతు పట్టని మిలియన్ డాలర్ల ప్రశ్నగా వుందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. తెనాలి ఘటనపై మౌనం వహిస్తున్న కొన్ని దళిత, క్రిష్టియన్ ఫాస్టర్ల సంఘాలు ఆ సామాజిక వర్గాల కోసం పని చేస్తున్నట్టుగా కాకుండా కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల కోసం పని చేస్తున్నట్టుగా వుందని, సంపన్న ఫాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్యో, ప్రమాదమో ఖచ్చితమైన ఆధారాలు లేకపోయినా ఉద్యమాలను ఉధృతం చేసిన కొంత మంది ప్రబుద్దులు నేడు బహిరంగంగా నడిరోడ్డుపై విచక్షణా రాహిత్యంగా అత్యంత పాశవికంగా లాఠిలు జులిపించిన తెనాలి 2 సి ఐ రాములు నాయక్ , 3 టౌన్ సి ఐ రమేష్ బాబు, కానిస్టేబుల్ చిరంజీవి (6068)ల చట్ట వ్యతిరేక చర్యను సరైన రీతిలో స్పందించ పోవటానికి గల బలహీనతలు, కారణాలు తెలియాలని అన్నారు. ఇంత ఘోరం తెనాలి నియోజకవర్గంలో శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. ఘటనలో పాల్గొన్న తెనాలి పోలీస్ లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. చట్టాలను అమలు చేయని ప్రభుత్వాలు ఎవరి కోసం పని చేస్తున్నట్టో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ ను అత్యంత పాశవికంగా గాయపరచి అతని మరణానికి కారణాల పైన కూడా రాజకీయ ప్రత్యారోపణలు చేసుకోవటం మినహా న్యాయ పరమైన కార్యాచరణ చేయకుండా కొంతమంది రాజకీయ స్వప్రయోజనాలు పొందారు అనటంలో ఏమాత్రం సందేహం లేదు. నిత్యం పాలకుల అకృత్యాలకు బలైతున్నది సామాన్య నిరుపేద దళితులు, క్రిష్టియన్ విశ్వాసకులేనని, తెనాలి ఘటన మన ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ మీడియాకు పెద్ద న్యూస్ కాకపోవటం ఆంధ్రుల దురదృష్టంగా బావించాలని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. నిరంతరం 3 దశాబ్దాల పైబడి దళిత, క్రిష్టియన్ నిరుపేద బాధితుల పక్షాన అండగా ఉంటున్న "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" తెనాలిలో జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తుంది. ఈ పాశవిక ఘటనకు నిరసనగా హోమ్ మంత్రి అని రాజీనామా చేయాలి. తెనాలి ఘటనకు పూర్తి భాద్యులైన పోలీస్ లపై సంబందిత చట్టాల ప్రకారం కేసులు కట్టి విధుల నుండి తొలగించాలి. తెనాలిలో ఇంత నీచమైన చర్య జరిగినా చోద్యం చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు రాజీనామాలు చేయాలి. తక్షణమే మొత్తం ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో అధికారిక ప్రకటన చేయాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు బాటలో

# అందరం నడవాలి: అశోక్ గజపతి రాజు

- కడపలో రెండో రోజు టీడీపీ మహానాడు సభలు
- మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు ప్రసంగం
- తెలుగువారి ఘనతను చాటి చెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అంటూ ప్రశంస
- ఆ ఘనతను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు ఆదర్శంగా ఉండాలని పిలుపు

**కడప, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** కడపలో రెండో రోజు టీడీపీ మహానాడు సభలు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నేతలు ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు ప్రసంగించారు. తెలుగువారి ఘనతను చాటి చెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఆ ఘనతను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. జీవించాక మరణించక తప్పదు.. మరణించినా ప్రజల గుండెల్లో నిలబడటం చాలా గొప్ప విషయం అన్నారు. అలా ఉన్న వ్యక్తే అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న నారా చంద్రబాబు బాటలో అందరం నడవాలని అశోక్ గజపతి రాజు తెలిపారు. మహాత్ములని స్ఫూర్తిగా తీసుకొని నడిచిన నందమూరి నేడు మనందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. పసుపు అంటే పుణ్యమైన రంగు.. ఆ చక్రం శ్రమ జీవులకోసం, ఆ నాగలి రైతులకోసం ఆ గుడిసె అందరికి ఇళ్లకోసం ఇది పేదలకోసం పుట్టిన జెండా.. ప్రజలకోసం నిలిసిన పార్టీ అని చెప్పారు. ఆత్మగౌరవంతో ఉండాలని ఎన్టీఆర్ ఆకాంక్షించేవారని ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి గుర్తు చేశారు. మనం నిర్భయంగా పనిచేయగలితే మన ఆత్మగౌరవాన్ని పెంచుకోగలుగుతామన్నారు. నాడు అన్నగారిపై కూడా అక్రమ కేసులు పెట్టారని, అయినా ముఖ్యమంత్రి హోదాలో కోర్టుకు వెళ్లి సమాధానం ఇచ్చారని తెలిపారు. అలాగే చంద్రబాబును అక్రమంగా 52 రోజులు జైల్లో పెట్టినా ఆయన అధైర్య పడలేదన్నారు. గత ప్రభుత్వం లాంటి పాలనను తానెప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి ఉన్నంత వరకు తెలుగుదేశం ఉంటుందన్నారు. ప్రజలకోసం పనిచేసే పార్టీ.. ఆత్మగౌరవాన్ని పెంచే పార్టీ టీడీపీ అని తెలిపారు. ఎక్కడున్నా తెలుగువారి కీర్తిని చాటి చెప్పాలన్నారు. భవిష్యత్తు మన యువకులది.. అందరు కలిసి పనిచేయాలని అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు.



## గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి



**రాజమహేంద్రవరం సిటీ, మే28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 గోరక్ష చట్టాన్ని అమలులోకి తెచ్చిందని, చట్టమైతే అయ్యింది కాని అమలుకు నోచుకోవడం లేదని తక్షణం 1977 గోరక్ష చట్టాన్ని అమలు చెయ్యాలని ఉత్తరాంధ్ర గోరక్ష ప్రముఖ్ సుబ్బారాయుడు, జిల్లా గోరక్ష ప్రముఖ్ దినేష్ వైష్ణవ్, విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి అనంత్, గోరక్ష టీమ్ సభ్యులు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, ఆర్డీవో సురేష్ బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారితో గోరక్షక్ టీమ్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఆర్టికల్ 48 నిబంధనలు కూడా గోరక్ష కోసం ఏర్పాటు చేసినవే. అయినప్పటికీ చట్టవిరుద్ధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా గోవధ జరుగుతోందన్నారు. బలిష్టంగా ఉన్న ఎద్దులను, పాలిచ్చే ఆవులను మరియు దూడలను కూడా వధిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధశాలలను తక్షణం మూసివేయాలని, ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి కల్పించి, ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోశాలను ఏర్పాటు చెయ్యడంతోపాటు గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలన్నారు. ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా ఈ గోవధ మరీ రెట్టింపు స్థాయిలో జరుగుతోందని, చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గో ప్రేమికులు, గోరక్ష సంస్థలు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుకుమారి



**టీ. నర్సాపురం, మే 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గతంలో భీమడోలు మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారిగా పని చేసిన గారపాటి నాగరాజు కుమారి పదోన్నతిపై టీ. నర్సాపురం మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# రాజ్యసభకు కమల్‌హాసన్..

## ఎంఎన్ఎం-డీఎంకే అధికారిక ప్రకటన



**తమిళనాడు : మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఖరారు చేశాయి.**

ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం. షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### అన్నాడీఎంకే బలం అంతంతే.. భాజపా మద్దతు కీలకం

అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది భాజపా, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. భాజపా ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరుపార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

## నీటిపై తేలుతూ.. గాల్లో విహరిస్తూ.. అందుబాటులోకి రానున్న సీ ప్లేన్ సేవలు



**విజయవాడ మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** విమానాశ్రయంలో రన్‌వేపై దూసుకెళ్లి.. ఆపై ఎక్కడో జలాశయానికి చేరుకొని, అక్కడ నీటిపై తేలియాడుతూ.. మళ్లీ నింగిలోకి ఎగిరి విహరించేలా చేసే సీ ప్లేన్ సేవలు రాష్ట్రంలో త్వరలో అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఈ సర్వీసులు నడిపేందుకు మొత్తం 11 ప్రాంతాల (లొకేషన్ల)ను ప్రభుత్వం గుర్తించింది.

## గోదావరిలో గల్లంతైన ఘటన.. ఎనిమిదో మృతదేహం లభ్యం

**ముమ్మిడివరం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** గోదావరిలో గల్లంతయిన 8 మంది మృతదేహాలూ లభ్యమయ్యాయి. మంగళవారం వరకు ఏడు మృతదేహాలు లభ్యం కాగా.. నేడు మరొకరిది లభించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం గోదావరిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. ఒకరిని రక్షించబోయి మరొకరు వెళ్లి నదిలో కొట్టుకుపోయారు. కె.గంగవరం మండలం శేరులంకకు చెందిన పొలిశెట్టి అభిషేక్ తన ఇంట్లో జరిగిన వేడుకకు స్నేహితులను ఆహ్వానించాడు. కాకినాడ, రామచంద్రపురం, మండపేట ప్రాంతాలకు చెందిన యువకులు హాజరయ్యారు. మధ్యాహ్న భోజనాల తర్వాత ముమ్మిడివరం మండలం కమినిలంక సమీపంలోని గౌతమి గోదావరి తీరానికి వెళ్లారు.

## మంత్రి దుర్గేష్ దృష్టికి కడియం నర్సరీ సమస్యలు



**కడియం, మే 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ సమస్యలను సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఫోటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం రాజమహేంద్రవరం మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.నర్సరీ రైతుల అందరి తరుపున నర్సరీ అసోసియేషన్ సంఘానికి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో కడియం నర్సరీ రంగం అభివృద్ధి,బోటనికల్ గార్డెన్, ప్లాంట్ బయో డైవర్సిటీ కేంద్రం ఏర్పాటు కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఉద్యానవన మొక్కల పెంపకం ద్వారా రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కు దోహదపడటం,అమరావతిలో థాయిలాండ్ తగరహాలో చాటు చక్ లాంటి మార్కెట్‌ను కూడా ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.దీని ద్వారా చిన్న సన్నకారు నర్సరీ రైతులు అభివృద్ధి చెందుతారని అయ్యప్ప వివరించారు.రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అదే విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిల్ ఫండ్స్ ద్వారా నర్సరీ అసోసియేషన్ కి జేసీబీ ని సమాకూర్చాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుల జనరల్ సెక్రటరీ కొండేపూడి నాగు, సెక్రటరీ తాడాల నాగ్వేశ్వర్రావు,జాయింట్ సెక్రటరీ గాజుల రత్తయ్య,ట్రెజరర్ రత్నం బాబ్జి, డైరెక్టర్ గాద నాగేశ్వర్రావు, కో అప్షనల్ మెంబర్ క్రొవ్విడి వాసు తదితరులు పాల్గొన్నారు



# స్వదేశీ మానవ రహిత

## వైమానిక వ్యవస్థను పరిశీలించిన ఆర్మీ చీఫ్

**ఇంటర్నెట్‌డెస్క్: కాల్పుల విరమణ ఒప్పందంతో సరిహద్దులో భారత్-పాక్ ఉద్రిక్తలు చల్లారినప్పటికీ.. భారత సైన్యం మాత్రం పూర్తిస్థాయి సన్నద్ధతను ప్రదర్శిస్తోంది. అలాగే అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని.. పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది బబీనా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌కు వెళ్లారు**

మానవ రహిత వైమానిక వ్యవస్థలు.. వాటిని ఎదుర్కొనేందుకు వాడే ఆయుధాలను ఆర్మీ చీఫ్ పరిశీలించారు. ఈ మేరకు అడిషనల్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. ఇవన్నీ మన బలగాల పోరాట సామర్థ్యాన్ని, కచ్చితత్వాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొంది. అలాగే ఆ దృశ్యాలను పంచుకుంది.

యూఏఎస్ కౌంటర్ యూఏఎస్ తో పాటు లాయిటరింగ్ మ్యూనిషన్స్ గురించి ఆ పోస్టులో ప్రస్తావించింది. లాయిటరింగ్ మ్యూనిషన్ కూడా ఒక యూఏవీనే. ఇది టార్గెట్ చేసిన ప్రాంతంపై సంచరించి, ముప్పును గుర్తిస్తుంది. తర్వాత దాడిచేస్తుంది. ఆత్మాహుతి డ్రోన్లు, ఎక్స్‌ప్లోడింగ్ డ్రోన్లు దీనికిందికి వస్తాయి. ఇవి ఆటోమేటిక్‌గా ఆపరేట్ కాగలవు. మనుషులు ఆపరేట్ చేసేవిధంగానూ రూపొందించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడానికి వీటిని ఉపయోగించారు. కాగా.. అత్యంత అధునాతన ఐదోతరం స్టెల్త్ యుద్ధవిమానాన్ని సాకారం చేసే దిశగా కీలక ముందడుగు పడిన సంగతి తెలిసిందే. ‘అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్’ (ఆమ్కా) ప్రాజెక్టు అమలు కోసం ‘ఎగ్జిక్యూషన్ నమూనా’ తయారీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశీయ పరిజ్ఞానంతో ఆమ్కా ప్రాజెక్టుపై భారత్ కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. దీనికింద మధ్యశ్రేణి అధునాతన స్టెల్త్ యుద్ధవిమానాన్ని అభివృద్ధిచేస్తోంది. ఇది శత్రువుల రాడార్లను ఏమార్చి, వారి గగనతలంలోకి చొచ్చుకెళుతుంది. దీనిద్వారా భారత వైమానిక పోరాట సామర్థ్యం మరింత మెరుగుపడుతుంది. అదే రోజు ద్వివేది ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌కు వెళ్లారు.

# కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తా: రిషభ్ పంత్



**భారతజట్టు త్వరలోనే ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో తాను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని పంత్ అంటున్నాడు. చిన్న విరామం తర్వాత తిరిగి ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం సన్నద్ధమవుతా అని వివరిస్తున్నాడు. ఇంగ్లండ్ టూర్ నేపథ్యంలో ఇటీవలే భారత జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున పెద్దగా రాణించని పంత్ మంగళవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ బాదాడు. 61 బంతుల్లో 118 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో ఇంగ్లండ్ పర్యటనకు ముందు తిరిగి లయ అందుకోవడం టీమ్‌ఇండియాకు శుభపరిణామం అని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.**

'ఐపీఎల్ సీజన్ త్వరలో ముగియబోతోంది. తర్వాత టీమ్‌ఇండియా, ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో నేను కొద్ది రోజులు క్రికెట్ ఆలోచనల నుంచి దూరంగా ఉంటా. తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టులకు సన్నద్ధమవుతా. ప్రతి మ్యాచ్‌లోనూ బాగానే ఆడాలని అనుకుంటాను. కానీ అన్నిసార్లూ అలా జరగదు. ఆర్సీబీతో మ్యాచ్‌లో నాకు మంచి ప్రారంభం లభించింది. దాన్ని నేను భారీ స్కోర్‌గా మలచాలి అనుకున్నాను. అలాగే నేను ఇప్పటికీ ఉత్తమ ఆటగాళ్ల నుంచి నిరంతరం నేర్చుకుంటూనే ఉంటా' అని రిషభ్ పంత్ తన మనసులోని మాటల్ని బయటపెట్టాడు.

# రిషభ్ పంత్ సామర్థ్యం మీద మాకు సందేహం లేదు: జహీర్ ఖాన్



**ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రిషభ్‌పంత్ పెద్దగా పరుగులు చేయలేదు. అయినప్పటికీ అతడి శక్తి, సామర్థ్యాల మీద తమకు ఏమాత్రం సందేహం లేదని, పంత్‌పై పూర్తి విశ్వాసం ఉందని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మెంటార్ జహీర్ ఖాన్ అన్నాడు. ఐపీఎల్ మెగావేలంలో రికార్డు స్థాయిలో రూ.27 కోట్ల ధర పలికిన రిషభ్ ఈ టోర్నీలో అంతగా రాణించలేదు. 13 ఇన్నింగ్స్‌ల్లో 269 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మంగళవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో మాత్రం అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 61 బంతుల్లోనే 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. పంత్ విజృంభించి ఆడినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఆర్సీబీనే విజయం సాధించింది.**

'రిషభ్ పంత్ ఒక మంచి నాయకుడు. అది మాకు సానుకూలాంశం. ఈ సీజన్‌లో బ్యాటింగ్ ఫామ్ విషయానికొస్తే.. అతడికి ఇదో లర్నింగ్ ఎక్స్‌పీరియన్స్. కానీ పంత్ శక్తి, సామర్థ్యాల మీద ఎవ్వరికీ ఏ అనుమానమూ లేదు. అతడు ఈ సీజన్‌లో చివరి మ్యాచ్‌లో తన సెంచరీతో అందరికీ ఓ సందేశం ఇచ్చాడు' అని జహీర్ ఖాన్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. అలాగే ఈ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ప్రదర్శన గురించి కూడా మాట్లాడాడు. 'ఐపీఎల్ సీజన్ ప్రారంభం నుంచీ, ప్లేఆఫ్స్ చేరుకోవాలనే ఆశయంతోనే ఆడాలి. మేం కూడా ఆ ప్రయత్నమే చేశాం. కానీ ఈ సీజన్‌లో మేం గాయాల కారణంగా పలువురు ప్రధాన బౌలర్ల సేవలను కోల్పోయాం. అయినప్పటికీ ముందుకు సాగడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాం. బౌలింగ్‌లో పలు కాంబినేషన్లను ప్రయత్నించాం. కానీ దురదృష్టవశాత్తు మేం ఈ యత్నంలో విజయం సాధించలేదు. అయితే బ్యాటింగ్ విభాగంలో మాత్రం బలంగానే ఉన్నాం. ఐదెన్ మార్‌క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ వంటి విదేశీ బ్యాటర్లతో జట్టు సమతూకంగానే ఉంది' అని జహీర్ ఖాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## దినేశ్ కార్తిక్ మాటలు నాలో స్ఫూర్తిని నింపాయి: జితేశ్ శర్మ



**ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ జట్టు 20 ఓవర్లకు మూడు వికెట్లు నష్టపోయి 227 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బెంగళూరు 18.4 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 230 రన్స్ చేసింది. లఖ్‌నవూ మీద ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 33 బంతుల్లోనే 85 పరుగులు చేసి ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన జితేశ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్'గా నిలిచాడు. తాను బ్యాటింగ్‌కు వెళ్లడానికి ముందు తమ మెంటార్ దినేశ్ కార్తిక్ చెప్పిన మాటలే స్ఫూర్తిని నింపాయని జితేశ్ అన్నాడు.**

కొండంత లక్ష్యాన్ని ఛేదిచే క్రమంలో ఆర్సీబీ 123 పరుగుల వద్ద 4 వికెట్లు కోల్పోయింది. ఛేజ్ మాస్టర్‌గా పేరున్న విరాట్ కోహ్లి 12వ ఓవర్లో తన వికెట్ కోల్పోయాడు. అప్పుడు క్రీజులోకి జితేశ్ వచ్చాడు. అక్కడి నుంచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. 257.58 స్ట్రైక్‌రేట్‌తో 85 పరుగులు చేశాడు. మయాంక్ అగర్వాల్‌తో కలిసి 107 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనపై మ్యాచ్ అనంతరం జితేశ్ ఆనందం వ్యక్తం చేశాడు. 'నా సంతోషాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నా. ఇలా ఆడానన్న విషయాన్ని ఇంకా నమ్మలేకపోతున్నా. విరాట్ కోహ్లి అవుట్ అయిన తర్వాత బ్యాటింగ్‌కు వెళ్లాను. మా మెంటార్ దినేశ్ కార్తిక్.. 'బాగా ఆడి.. జట్టును గెలిపించు' అని సూచించాడు. ఆ మాటలే నాలో స్ఫూర్తిని నింపాయి. నేను తర్వాత మ్యాచుల్లో కూడా ఇదే ఆటతీరును కొనసాగించే ప్రయత్నం చేస్తాను' అని జితేశ్ శర్మ వివరించాడు.

# గుల్వీర్ పసిడి పరుగు




**గమి (దక్షిణ కొరియా):** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తొలిరోజే భారత్ పసిడి బోణీ కొట్టింది. 10 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ స్వర్ణం గెలుచుకున్నాడు. అతడు 28 నిమిషాల 38.63 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచాడు. మెబుకి సుజుకి (జపాన్, 28 నిమిషాల 43.84 సె) రజతం, ఆల్బర్ట్ రోప్ (బహ్రెయిన్, 28 నిమిషాల 46.82సె) కాంస్యం సొంతం చేసుకున్నారు. భారత అథ్లెట్ సవాన్ బర్వాల్ (28 నిమిషాల 50.53 సె) కొద్దిలో పతకాన్ని కోల్పోయాడు. యూపీలోని అలీగఢ్‌లో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన గుల్వీర్.. ఈ ఏడాది ఆరంభంలోనే 10 వేల మీటర్లలో జాతీయ రికార్డు (27 నిమిషాల 00.22 సె) నెలకొల్పాడు. 5 వేల మీటర్లలోనూ జాతీయ రికార్డు (12 నిమిషాల 59.77 సెకన్లు) అతడి ఖాతాలోనే ఉంది. 20 కి.మీ రేస్‌వాక్‌లో సెబాస్టియన్ కాంస్యం గెలుచుకున్నాడు. అతడు గంట 21 నిమిషాల 13.5 సెకన్లలో రేసు పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచాడు. వాంగ్ (చైనా, గంట 20 నిమిషాల 36 సెకన్లు) రజతం, యోషికవా (జపాన్, గంట 20 నిమిషాల 44.9 సెకన్లు) కాంస్యం గెలుచుకున్నారు. ఇదే ఈవెంట్లో అమిత్ (గంట 22 నిమిషాల 14.3 సెకన్లు) అయిదో స్థానంలో నిలిచాడు. డెకథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ (4205) అగ్రస్థానంలో నిలిచాడు. తొలిరోజు అతడు 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, హైజంప్, 400 మీటర్ల పరుగులో పోటీపడ్డాడు. 110 మీటర్ల హర్డిల్స్, డిస్కస్‌త్రో, పోల్‌వాల్ట్, జావెలిన్‌త్రో, 1500 మీటర్లలో బరిలో దిగాల్సి ఉంది. పురుషుల 400 మీటర్లలో విశాల్ ఫైనల్ చేరాడు. సెమీస్‌లో 46.05 సెకన్లలో లక్ష్యాన్ని అందుకుని హీట్-2లో మూడో స్థానంలో నిలిచాడు. పురుషుల 1500 మీటర్లలో యూనస్ షా (3 నిమిషాల 46.96 సె) పతకపోరులో అడుగుపెట్టాడు. మహిళల 400 మీటర్లలో రుపల్ చౌదరి (53.00 సె), విత్య (53.32 సె) పతక రౌండ్ చేరారు. జావెలిన్‌లో అన్నురాణి నిరాశపరిచింది. ఆమె 58.30 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి నాలుగో స్థానంలో నిలిచింది. బుధవారం మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి బరిలో దిగనుంది.

# అజరెంకా ఫటాఫట్

## జకోవిచ్, సినర్ ముందంజ



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్లో విక్టోరియా అజరెంకా అదరగొట్టింది. దూకుడైన ఆటతో ఈ బెలారస్ స్టార్ తేలిగ్గా రెండో రౌండ్లో ప్రవేశించింది. మంగళవారం మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె 6-0, 6-0తో విక్‌మేయర్ (జర్మనీ)ని చిత్తు చేసింది. కేవలం 48 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో అజరెంకా జోరు ముందు విక్‌మేయర్ ఏమాత్రం నిలవలేకపోయింది. ప్రత్యర్థి ఒక్క గేమ్ కూడా గెలిచే అవకాశం ఇవ్వని అజరెంకా.. ఆరుసార్లు విక్‌మేయర్ సర్వీస్ బ్రేక్ చేసి ఘన విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో 3 ఏస్‌లతో పాటు 15 విన్నర్లు కొట్టింది. ఓపెన్ శకంలో గ్రాండ్‌స్లామ్ మెయిన్‌డ్రా మ్యాచ్‌ను 6-0, 6-0తో నెగ్గిన పెద్ద వయస్కురాలిగా 35 ఏళ్ల అజరెంకా ఘనత సాధించింది. రెండోసీడ్ కొకోగాఫ్ (అమెరికా) ముందంజ వేసింది. ఆమె 6-2, 6-2తో గాడ్కి (ఆస్ట్రేలియా)పై నెగ్గింది. ఈ మ్యాచ్‌లో ఆమె ఆరుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసింది. ఆరోసీడ్ ఆండ్రీవా (రష్యా) 6-4, 6-3తో బుసా (స్పెయిన్)పై, కెనిన్ (అమెరికా) 6-3, 6-1తో గ్రిచెవా (ఫ్రాన్స్)పై, వొండ్రుసోవా (చెక్) 6-4, 6-4తో సెలెక్‌మెటెవా (రష్యా)పై, జెస్సికా పెగులా (అమెరికా) 6-2, 6-4తో టాడ్‌ని (రొమేనియా)పై నెగ్గారు. సకారి (గ్రీస్), జాబెర్ (ట్యునీసియా) ఓడిపోయారు. సకారి 3-6, 6-7 (4-7)తో జాక్‌మోట్ (ఫ్రాన్స్) చేతిలో.. జాబెర్ 6-7 (4-7), 0-6తో ఫ్రెచ్ (పోలెండ్) చేతిలో పరాజయం పాలయ్యారు

జకోవిచ్ శుభారంభం: రికార్డు స్థాయిలో 25వ టైటిల్‌పై గురిపెట్టిన సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ఈ ఆరో సీడ్ 6-3, 6-3, 6-3తో మెక్‌డొనాల్డ్ (అమెరికా)పై విజయం సాధించాడు. అయిదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన నొవాక్.. పెద్దగా కష్టపడకుండానే నెగ్గాడు. ఈ క్రమంలో 7 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టాడు. రష్యా స్టార్ ఆండ్రీ మెద్వెదెవ్ తొలి రౌండ్లోనే ఓడిపోయాడు. అతడు 5-7, 3-6, 6-4, 6-1, 5-7తో నోరి (బ్రిటన్) చేతిలో కంగుతిన్నాడు. తొలి రెండు సెట్లు ఓడినా.. మెద్వెదెవ్ పోరాడాడు. తర్వాతి రెండు సెట్లు నెగ్గి మ్యాచ్‌లో నిలిచాడు. అయిదో సెట్లో కీలక సమయంలో తడబడి మ్యాచ్ చేజార్చుకున్నాడు. టాప్‌సీడ్ సినర్ (ఇటలీ), మూడోసీడ్ జ్వెరెవ్ (జర్మనీ), తొమ్మిదో సీడ్ డిమెనర్ (ఆస్ట్రేలియా) శుభారంభం చేశారు. సినర్ 6-4, 6-3, 7-5తో రిందర్‌నెచ్ (ఫ్రాన్స్)ను ఓడించాడు. జ్వెరెవ్ 6-3, 6-4, 6-4తో థియెన్ (అమెరికా)పై నెగ్గగా.. డిమెనర్ 6-3, 6-4, 7-6 (8-6)తో లాస్లో జెర్ (సెర్బియా)పై గెలిచాడు. క్వినెన్ (అమెరికా)తో మ్యాచ్‌లో 6-2, 6-3, 2-6తో ఉన్నప్పుడు 16వ సీడ్ దిమిత్రోవ్ (బల్గేరియా) గాయంతో పోటీ నుంచి తప్పుకున్నాడు.

